## ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయాలి..

**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో బుధవారం రోజున కుడా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనుల పురోగతి గురించి కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జంక్షన్ నిర్మాణానికి సంబంధించిన మ్యాపును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ పనులు

వివరాలు 2లో

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శనివారం 17,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

# ప్రజా సమస్యలపై "ప్రజాజ్యోతి" నిరంతర పోరాటం..!





- ప్రజాజ్యోతి సీఈవో భిక్షా రెడ్డి
- పరకాలలో ఉమ్మడి జిల్లా పాత్రికేయుల సమావేశం
- ప్రజల సమస్యలపై అక్షర సమరం సాగిద్దాం..!
- హనుమకొండ జిల్లా స్టాపర్ శ్రీనివాస్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి న్యూస్..**

ప్రజా సమస్యలపై ప్రజాజ్యోతి నిత్యం పోరాటం సాగిస్తుందని ప్రజాజ్యోతి సీఈవో భిక్షా రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా పాత్రికేయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాజ్యోతి సీఈవో భిక్షా రెడ్డి హాజరై మాట్లాడుతూ.. నీతి,నిజాయితీతో ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు వారధిగా ప్రజాజ్యోతి పత్రిక, పాత్రికేయులు ముందు వరుసలో ఉన్నారన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసి సమాజాన్ని మేల్కొల్పే పాత్ర పాత్రికేయులు పోషించాలని,నేటి సమాజంలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా,అక్షరాన్ని కలుషితం చేయకుండా కలం సత్తా ఏంటో చూపించాలన్నారు .ప్రస్తుతం జర్నలిజంలో ఉన్నటువంటి సమస్యలపై ఎప్పటికప్పుడు ఐక్యతతో ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తూ నిత్యం అక్షర యుద్ధం చేయాలన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పాత్రికేయులు రాస్తున్న కథనాలపై పాత్రికేయులను అభినందించారు. అనంతరం పాత్రికేయులకు ప్రజాజ్యోతి వార్షికోత్సవ జ్ఞాపికలు అందించారు.



## నిత్యం వార్తల కోసం అన్వేషించాలి: శ్రీనివాస్ రెడ్డి

ప్రజా జీవితంలో ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిస్వార్ధంగా పనిచేసే ఏకైక వృత్తి జర్నలిజం వృత్తి అని హనుమకొండ జిల్లా ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలను మేల్కొల్పే వార్తలు రాయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పథకాలలో ఉన్న లోపాలను కూడా ప్రశ్నించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ బతుకులపై ప్రత్యేక కథనాలు రాయాలని తద్వారా ప్రజల జీవన శైలి ప్రభుత్వాలకు తెలుస్తుంది అన్నారు. ఒక్క పాత్రికేయుడు నిద్రావస్తులో ఉంటే సమాజం చీకటిమయం అవుతుందని విరామం లేకుండా పాత్రికేయులు అక్షర యుద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ స్టాపర్ మహేందర్ రెడ్డి వరంగల్ ఉమ్మడి జిల్లా పాత్రికేయులు జన్ను వేణుగోపాల్, రాజేందర్, రమణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయాలి..



దాదాపు 80% వరకు పూర్తయ్యాయని మిగతా పనులను పది రోజుల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఫౌంటెన్ నిర్మాణం, గ్రీనరీ ఏర్పాటు, శిల్పాలు, విద్యుత్ లైట్లు, హై మాస్ట్ లైట్లు, సైన్ బోర్డులు, జిబ్రా క్రాసింగ్ ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. బస్టాండ్ ప్రాంగణం, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్ పరిశీలించారు. క్యాంటీన్ ఏర్పాటు బాగుందని, విజయవంతంగా క్యాంటీన్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జంక్షన్ నిర్మాణం, సుందరీకరణ పనుల గురించి అధికారులకు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. 48

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



**శాంపేట ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు తేనేటి రామకృష్ణ రెడ్డి గారి అమ్మమ్మ గంగుల పుష్పమ్మ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ రాయరాకుల మొగిలి మృతురాలి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతురాలి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తమ పగడ సానుభూతి తెలియజేశారు. వారి వెంట బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవి కిరణ్, మండల అధ్యక్షులు నరహరి శెట్టి రామకృష్ణ, సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కోమటి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి




**వర్ధన్నపేట ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట మండలంలో అగ్నిమాపక వార్షికోత్సవాల సందర్భంగా వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ , ప్రైవేట్ హాస్పిటల్ లక్ష్మీ గణపతి, వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు వెళ్లి అగ్నిమాపక శాఖ అధికారులు అక్కడ ఉన్న ప్రజలకు హాస్పటల్లో ఉన్న సిబ్బందికి అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన నివారణ చర్యల గురించి వివరించి అగ్ని ప్రమాదల పట్ల సమయస్ఫూర్తితో వ్యవహరించాలని అగ్ని పమాదం జరిగినప్పుడు తక్షణమే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారి సిహెచ్ జైపాల్ రెడ్డి, ప్రధమ అగ్నిమాపకులు దిలీప్ కుమార్ వాహన చోదకుడు అన్నమయ్య అగ్నిమాపకుడు కృష్ణకుమార్, రమేష్ ,నవీన్ హెూంగార్డులు రఘు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి...** మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి లో పలువురు లబ్ధిదారులకు చెందిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం చేపట్టి ఎన్ని రోజులు అవుతుందని, నిర్మాణానికి మెటీరియల్ ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని, ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, ఎంత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టారని గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునే విధంగా చూడాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు రెండు రోజుల్లో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో జమా చేయనున్నట్లు తెలిపారు. ఈ గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూ–రయ్యాయని, ఇప్పటివరకు ఎన్ని ప్రారంభమయ్యాయి అని ఎంపీడీవో వీరేశంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధి దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కి పదివేల ఆర్థిక సాయం

**శాయంపేట ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి:** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన అన్నేబోయిన సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కూతురు కృష్ణవేణి తో చదువుకున్న తోటి స్నేహితులు బుధవారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు మానస, సల్మా, శ్రీదేవి,శ్రీలజ, స్పందన, మహేష్, వేపదిష్, నాగరాజ్, సునీల్, వెంకటేష్ సందీప్, ప్రశాంత్, సునీల్, సందీప్, నరేష్, శ్రీకాంత్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# దామెర మండల కేంద్రంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం..

**దామెర, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):**



దామెర మండల కేంద్రంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. దామెర మండల కేంద్రంలో బ్యాంకు శాఖ ఏర్పాటు కోసం బీజేపీ డిమాండ్ బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. భారతీయ జనతా పార్టీ %-% దామెర మండల అధ్యక్షుడు శ్రీ వెల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మరియు దామెర మాజీ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి, బత్తుల సుమంత్ తో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను కలిసి, దామెర మండల కేంద్రంలో తక్షణమే బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయచందర్ గారు రెడ్డి మాట్లాడుతూ..

“గత తొమ్మిదేళ్లుగా దామెర మండల కేంద్రంగా కొనసాగుతున్నా, ఇప్పటికీ బ్యాంకింగ్ సదుపాయాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నక్సలైట్ బెదిరింపుల కారణంగా వరంగల్ పట్టణానికి తరలించబడింది,” అని తెలిపారు. “బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేక పోవడం గ్రామీణాభివృద్ధిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే దామెరలో బ్యాంకు శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం,” అని పేర్కొన్నారు.ప్రస్తుతం దామెర మండలంలో తహసీల్దార్, ఎంపిడీవో, పోలీస్ స్టేషన్ వంటి కీలక ప్రభుత్వ శాఖలు ఉన్నప్పటికీ, బ్యాంక్ లేకపోవడం వల్ల లాదెళ్ల, కోగిల్వాయి, సింగరాజుపల్లి, వెంకటాపూర్, ఒగులాపూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు, డ్వాక్రా సభ్యులు, చిన్న వ్యాపారులు, పింఛన్ దారులు, ఉద్యోగులు అందరికీ బ్యాంకు అందుబాటులో లేక అనేక సమస్యలు ఎదురవుతున్నాయని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ విషయమై కలెక్టర్ ఎంతో సంకల్పంతో స్పందించి, సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పట్టించుకోని అధికారులు వేలాడుతున్న కరెంటు తీగలు

## వ్యవసాయం చేసుకునేది ఎలా



**రఘునాథపల్లి, ఏప్రిల్ 16 ( ప్రజాజ్యోతి)**

రఘునాథపల్లి మండలం మేకలగట్టు సమీపంలోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్ తీగలు వేలాడుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి చెందిన రజినీకాంత్, పొలాం మీదుగా గతంలో విద్యుత్ అధికారులు లైన్లు లాగారు. కొన్నేళ్లుగా తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. దీంతో పొలంలో సేద్యం చేయాలంటే తీగలు తగులుతాయనే భయంతో కూలీలు, మరియు వరికోయడానికే వరికొత్త మిషన్, రావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు..

## ఏజెన్సీ చట్టలకు లోబడి

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇవ్వాలి



**కొత్తగూడ ఏప్రిల్ 16 ( ప్రజాజ్యోతి)**

కొత్తగూడ :కొత్తగూడ మండల ఎంపీడీఓ కి ఆదివాసీ హక్కుల పోరాట సమితి “తుడుం దెబ్బ”కొత్తగూడ మండల కమిటీ అధ్యక్షులు పూనేం సందీప్, మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి వినతి పత్రం ఇస్తూ...భారత రాజ్యాంగం గుర్తించిన 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో 1/59,1/70, పేసా-1996 చట్టలు అమలులో ఉన్నందున ఏజెన్సీ చట్టాలను పరిగణ లోకి తీసుకొని ఏజెన్సీ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “ ఇందిరామ్మా ఇళ్ల “ నిర్మా ణం లో ఆదివాసీ లకే అవకాశం కల్పించాలని” పేసా గ్రామ కమిటీ”ల ధ్వారానే లబ్ది దారుల ఎంపిక జరగాలని ఏజెన్సీ చట్టలకు విఘతం కల్గించే అధికారులపై అట్రా సిటీ కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలపడం జరిగింది.గత ప్రభుత్వం తెలంగాణ రాష్టం లో ప్రవేశ పెట్టిన “గృహ జ్యోతి “ పథకం ఏజెన్సీ ప్రాంత ంలో ఆదివాసీలనే లబ్ది దారులుగ ఎంపిక చేయాలనీ ఆదివాసీలకి 1/59 ,1/70, పేసా చట్టలు అమలులో ఉన్నందున వారి హక్కులు, చట్టలకు హాని కల్గించ వద్దు అని తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ 20 అక్టోబర్ 2023 న ఇచ్చిన కోర్ట్ జర్జీ మెంట్ కాపీ ని జత చేయడం జరిగింది.పూనేం సందీప్ కుమార్ , మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, ఈసం రాంగ రావు పేసా మొబలైజర్లు పాల్గొన్నారు..

## సింగరాజు పల్లిలో పోషణ పక్షం కార్యక్రమం



**దేవరుప్పుల ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):-**

దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భం దాల్చినప్పటినుండి పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు తీసుకోవాల్సిన పోషకాల గురించి వివరించారు. పల్లె దవాఖాన డాక్టర్ జెస్సిక మాట్లాడుతూ.. ఐరన్, కాల్షియం, ప్రోటీన్ వంటి ఉన్న పదార్థాలను తీసుకోవాలని సూచించారు. సృజన, కవిత, శారద, పధ్మ, మహేశ్వరి, రేణుక, లత, మంగమ్మ, లక్ష్మి, శంకరమ్మ తదితరులున్నారు.

# ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నది



**ఏప్రిల్ , 16(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి రూ.450 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పాలకుర్తిలోని 50 పడకల ఆసుపత్రిని అప్గ్రేడ్ చేయడంతో రాయపర్తి మండల అభివృద్ధి నిధులు కేటాయించామని, పెద్దవంగారాలో ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మించేందుకు నిధులు కేటాయించడం జరిగిందని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్లతో అభివృద్ధి జరుగుతూ ఉన్న అభివృద్ధిని చూసే ఓర్వు కోలేని చిల్లర మాటలు మాట్లాడుతు మా కుటుంబ విషయాలు నీకెందుకు, ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టిబడి అభివృద్ధి చేయుచు చూపిస్తానని విమర్శించారు. పాలకుర్తి,చెన్నూరు రిజర్వాయర్ పనులను త్వరలోనే పూర్తిచేస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఊరిలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని,బి ఆర్ ఎస్ పార్టీని దయాకర్ రావు,ను మళ్లీ చిత్తుచిత్తుగా ఓడిస్తా మని నీ కోవార్డుల అందర్నీ వదిలి పెట్టమని హెచ్చరించా రు. పాలకుర్తి లో దోచుకొని, ఆస్తులను అమెరికాలో దాచి పెట్టాడని తెలిపారు. ఈ సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నియోజక వర్గ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు..



**ఎల్కతుర్తి ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ గ్రామంలో బుధవారం రోజున రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు, పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది.గ్రామానికి చెందిన దగ్గు రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కి 57,500 రూపాయలు. అలాగేముప్పు రేణుక కి 21000 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు.గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు నార్లగిరి మొగిలి, కిసాన్ సెల్ అధ్యక్షులు, పుల్లూరి సంపత్ రావు, మంద భాస్కర్ ,యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మంద సుమన్ గౌడ్, వంగ నితిన్ గౌడ్, ముప్పు కుమార్ స్వామి,నార్లగిరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవ రెడ్డి సేవలు ఎనలేనివి

**మహాముత్తారం,ఏప్రిల్ 16 ( ప్రజాజ్యోతి)**

ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవ రెడ్డి సేవలు ఎనలేనివి అని డిటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ లింగా రెడ్డి అన్నారు.మండలంలోని ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారిగా పని చేస్తున్న పాశం సంజీవ రెడ్డి రజిత దేవి పదవీ విరమణ అభినందన సన్మాన సభ పాఠశాల ఆవరణ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన లింగారెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు సుమారు 36 ఏళ్ల పాటు సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత వారికి దక్కుతుందని అన్నారు. మండల విద్యాధికారి గా నోడల్ అధికారిగా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సమర్థ వంతంగా చేసి విద్యా రంగంలో మండలాన్ని ముందం జలో నిలిపారని అన్నారు .ఆత్మీయ అతిథి డెమాక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంగాధర్ మాట్లాడుతూ సేవా భావమే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం సంజీవ రెడ్డి ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు డిటిఎఫ్ సంఘంలో అంకితభావం గల కార్యకర్తగా వివిధ పదవుల్లో పనిచేస్తూ సంఘం బలోపేతానికి ఎనలేని కృషి చేశారని



తెలిపారు. కార్యక్రమానికి సంజీవ రెడ్డి బంధుమిత్రులు ఉపాధ్యాయ మిత్రులు పెద్ద ఎత్తున హాజరై వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలువేరు అశోక్ ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి పిఆర్ టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేగూరు సుభాకర్ రెడ్డి కుసునపు కిరణ్ కుమార్ ఆయా మండలాల ఎంఈఓ లు దేవ నాయక్ లక్షణ్ బాబు ప్రకాష్ వెంకట్ రాజం సిఎంఓ రమేష్ ఏఎంఓ లక్ష్మణ్ రఘుపతి రెడ్డి ఆరే రాకేష్ రెడ్డి బుచ్చి రాములు అశోక్ విజయ్ పాల్ రెడ్డి వాసుదేవ రెడ్డి భూమి రెడ్డి కృష్ణ ఉపాధ్యాయులు అనిల్ నాయక్ సకారం నాయక్ కామిడి సతీష్ రెడ్డి చంద్ర కల పెనుకుల యాదగిరి సుధాకర్ రెడ్డి వెంకటేష్ గీత రెడ్డి విద్యా సాగర్ రెడ్డి ఉమా రెడ్డి సింధుజ కార్తీక్ రెడ్డి పిట్ట రాజి రెడ్డి మానెమ్మ లెక్కల రవీంద్ర రెడ్డి సునీత బంధువులు రామా దేవి తదితరులు హాజరైనారు సుమారు 700 మంది వరకు ఉపాధ్యాయులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## నేడు చెల్పూర్ పీడర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గణపురం ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):**

చెల్పూర్ పీడర్ లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ తెలిపారు. 11కేవీ చెల్పూర్ టౌన్ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా మధ్యాహ్నం 12 గంటల నుండి 2:30 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఫిడర్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఏఈ వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.:

## సాయి చైతన్య ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గణపురం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 16**

తెలంగాణ రాష్టం నిజామాబాద్ జిల్లా సిపిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆలయ చిత్రపటాన్ని బహూకరించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**పాలకుర్తి ఏప్రిల్ , 16(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంని, అన్నదాత లకు మద్దతు ధరను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంతో రైతులు తమ పంటను నేరుగా విక్రయించుకునే మధ్యవర్తులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాగుతుందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు జాగ్రత్తలను కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్నమ్మన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శ్రీ కామాఖ్య పాలీ క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్ ను బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన నిర్వాహకులకు



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, ఏఎంసి వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, యకస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, యకంత రావు, కృష్ణ మూర్తి, పులి గణేష్, ఆదినారాయణ, భాస్కర్, భార్గవ్, మండల యూత్ అధ్యక్షులు హరీష్, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# నేడే ఎస్టీ వర్గీకరణకై తుడుం దెబ్బ బహిరంగ సభ.



**బయ్యారం,ఏప్రిల్ 16. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇల్లందులో గురువారం జరిగే ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు ఆదివాసీ బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం సభకు సంబందిత వివరాలు గురించి తుడుందెబ్బ మండల అధ్యక్షులు అలెం కృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30తెగలకు న్యాయం జరుగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆదివాసి ముఖ్య నాయకులు రాష్ట్ర మంత్రి సీతక్క,కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ,పోదెం వీరయ్య,గుమ్మడి నరసయ్య, మందకృష్ణ మాదిగ ఇతర ఆదివాసి ముఖ్య నాయకత్వం పాల్గొంటుందని తెలిపారు. బయ్యారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి ఎస్టీ వర్గీకరణ కోసం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఆదివాసి ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, ఉద్యోగులు, విద్యార్థులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆదివాసిల పోరాట సమితి తుడుందెబ్బ విజ్ఞప్తి చేసింది. వట్టం ఉపేందర్,జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, మండల ఉపాధ్యక్షులు బొల్లి మన్సూర్,జిల్లా ప్రచార కార్యదర్శి వజ్జా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సట్టా ఆడుతున్న వ్యక్తి అరెస్ట్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి శాంతినగర్ లో ఓ వ్యక్తి సట్టా గేమ్ ఆడుతున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. శాంతి నగర్ కు చెందిన బండి రాజు(39) అనే వ్యక్తి చట్ట వ్యతిరేకంగా సట్టా ఆడుతుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుండి రూ. 7320/- ల నగదు, సట్టా ఆటకు సంబంధించిన స్లిప్పులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారు. దాడిలో టాస్క్ ఫోర్స్ సీఐ జి బాబూలాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయండి

**-నగర మేయర్ గుండు సుధారాణి..**

**-నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మేయర్.**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 16ఠ (ప్రజాజ్యోతి):** వేగవంతంగా స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఇండోర్ స్టేడియం ప్రాంతంలో సుమారు రూ. 1 కోటి 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న స్విమ్మింగ్ ఫూల్ నిర్మాణ పనులను బుధవారం మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పనులు కొనసాగుతున్న తీరు పట్ల మేయర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులలో జాప్యం సరికాదని మేయర్ అన్నారు. పనులు త్వరితగతిన పుర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. స్విమ్మింగ్ ఫూల్ చుట్టు గ్రీనరీ ఏర్పాటు చేయాలని హార్టికల్టర్ అధికారిని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ రమేష్, ఎంహెచ్ఓ డా. రాజేష్, ఈఈ రవి కుమార్, డిఈ రాజ్ కుమార్, ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి**



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 16**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై గురువారం నిర్వహించే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని
పెద్ద సంఖ్యలో రైతులు ప్రజలు హాజరుకావాలని గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు జిల్లా కలెక్టర్, రాహుల్ శర్మ ఆదేశాలతో ఉదయం10 గంటలకు మండల కేంద్రంలోని రైతువేధిక భవనంలో రైతులకు చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నట్లు తాసిల్దార్ తెలిపారు.

## భూభారతి పోర్టల్ ( చట్టం )అవగాహన సదస్సు విజయవంతం చెయాలి



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 16**
గణపురం మండల కేంద్రంలో గురువారం రోజున ఉదయం 9:00 గంటలకు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పోర్టల్ (చట్టం )అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యానారాయణ రావు గారు విచ్చేయనున్నారు కావున అన్ని గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు మహిళా నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## వడగళ్ల వాన బీభత్సం

**-చేతికొచ్చిన పంట చేజారి పోయిందని**

**-బోరున విలపిస్తున్న రైతులు**



**టేకుమట్ల ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి న్యూస్**వి15
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో మంగళవారం రాత్రి కురిసిన బీభత్సమైన వడగండ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. అప్పులుతెచ్చి.. పెట్టుబడులు పెట్టి.. పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఇక ఆ పంట చేతికొచ్చి.. అప్పులు తీరుతాయనే భరోసాతో కంటి నిండా నిద్రపోతున్న ఆ రైతుకు వడగండ్ల వాన శాపంగా మారింది. ఉరుములు, మెరుపులతో కురిసిన రాళ్ల వర్షానికి పొలంలోని వడ్లు, మొక్కజొన్న పేరండ్లు మొత్తం కిందపడి పంట చేజారి పోవడం.. చేసిన అప్పులు ఎలా తీర్చాలనే బెంగతో రైతులు బోరున విలపించారు. ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని.. లేకుంటే మాకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు కన్నీరు పర్యంతమయ్యారు.

## అంగన్వాడీ పౌష్టికాహారాన్నిసద్వినియోగం చేసుకోవాలి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం గర్భిణిలకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్ వాడీ టీచర్లు సూచించారు. రఘునాథపల్లి మండలంలోని జాఫర్ గూడెం, వెల్ది, రఘునాథపల్లి అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఆరోగ్యం ఉండాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల తల్లులు, గర్భిణిలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే పిల్లలు వయస్సు తగ్గట్టుగా ఎదుగతారని అన్నారు. ఈకార్యక్రమంలో వెల్ది గ్రామంలో అంగన్వాడీ టీచర్లు కె.రజిత, బి.లావణ్య, రాసమల్ల .యాదలక్ష్మీ, జాఫర్ గూడెంలో జరిగిన కార్యక్రమంలో సెక్టర్ సూపర్ వైజర్ బి.సరస్వతి, అంగన్వాడీ టీచర్ రజిని, పంచాయితీ కార్యదర్శి కోటీశ్వర్. అంగన్వాడీ సూపర్ వైజర్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారుల ప్లీనరిని జయప్రదం చేయండి

**- ఉద్యమకారుల జిల్లా కార్యదర్శి చంటి భద్రయ్య**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**



ఈనెల 21న హైదరాబాద్ లో జరుగే తెలంగాణ ఉద్యమ కారులు ఫోరం ఆధ్వర్యంలో జరుగబోయే ప్లీనరిని ములుగు జిల్లా ఉద్యమ కారులు జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా ప్రధానకార్యదర్శి చంటి భద్రయ్య పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకుముందు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముఖ్యమంత్రి ని కోరుతూ హైదరాబాద్ లో ప్లీనరీని నిర్వహించడం జరుగుతు ందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర గడుస్తున్న ప్రభుత్వ ఉద్యమకారులను పట్టించుకోవడంలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దినం వచ్చే జూన్ 2 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనట్లయితే ప్రభుత్వంపై తిరుగుబాటుకు వెనుకాడేది లేదని అన్నారు. మరోతెలంగాణ పోరాటానికి ఉద్యమకారులు సిద్ధం కావల్సి వస్తుందని పేర్కొన్నారు. 12

## చిన్నారులను ఆశీర్వదించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**వర్ధన్నపేట ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన బుర్ర ఉమా –వెంకటరమణ ల కూతుర్లు అభిజ్ఞశ్రీ, రసజ్ఞశ్రీ నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు. ఈ సందర్బంగా రవీందర్ రావు చిన్నారులని అక్షింతలు వేసి ఆశీర్వధించి దీవెనలు అందించారు. అనంతరం ఆడపిల్ల జీవితంలో నూతన వాస్త్రా లంకరణ కార్యక్రమం జీవన గమనం లో అలంకరణ లాంటిది అని అన్నారు. ఆడపిల్ల పుట్టడం ఇంటికి అదృష్టం అని మన పూర్వికులు ఎన్నడో అన్నారు. అందుకే ఆడపిల్లని ఇంటి అదృష్టం దేవతగా భావిస్తారాణి అన్నారు. ఈ కార్యక్రమం లో టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు తో నాంపల్లి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, యం డి. అక్బర్ పాషా, చెంగల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా అనే ప్రచారం అవాస్తవం

**- జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని**
**- అసత్య ప్రచారాలు చేసే వారిపై క్రిమినల్ కేసుల నమోదు**
**- సోషల్ మీడియా దుష్ప్రచారంపై పత్రిక ప్రకటన విడుదల చేసిన డిసిఎస్ఓ సయ్యద్ షా ఫైజల్ హుస్సేని**



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**

రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం పూర్తిగా అవాస్తవమని ములుగు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. సోషల్ మీడియాలో ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాద్యాలలో ప్రచారం చేసినయెడల సంబంధిత అకౌంట్ హోల్డర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుంద న్నారు. సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురి అరెస్ట్

**11 కిలోల 210 గ్రాముల గంజాయి స్వాధీనం**
**కేసు వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు**






**గణపురంఏప్రిల్ , 16(ప్రజాజ్యోతి):**

భూపాలపల్లి జిల్లాలో నిషేధిత ఎండు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను గణపురం పోలీసులు పక్కా ప్రణాళికతో పట్టుకున్నట్లు భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావులి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. మంగళవారం సాయంత్రం గంజాయి రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు డీఎస్పీ ఆదేశాలతో చిట్యాల సిఐ మల్లేశ్ పర్యవేక్షణలో ఎస్ఐ అశోక్‌లి తన సిబ్బందితో కలిసి రవినగర్ గ్రామ శివారులోని మంగలోని కుంట మత్తడి వద్ద మాటు వేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో గుర్రంపేటకు చెందిన ఆరెల్లి అఖిల్, చెల్పూర్‌కు చెందిన ఆముదాల కార్తీక్, వరంగల్ జిల్లా వరికోల్ కు చెందిన ముస్కే రోహిత్ లు ఉండగా వారి వద్ద రూ. 5,60, 500 (1 కేజీ 50,000) విలువ గల 11 కిలోల 210 గ్రాముల నిషేదింపబడిన ఎండు గంజాయిలి ఒక సంచిలో పట్టుకొని ఉండగా, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వీరు సంపాదించే డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో గత కొద్ది రోజులుగా అక్రమంగా ఒరిస్సా రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు తెచ్చి భూపాలపల్లి, గణపురం మండల పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నారని తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వహించిన చిట్యాల సిఐ మల్లేశ్, సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, సిసిఎస్ ఎస్ఐ భాస్కర్ రావు, సిబ్బంది పీసీలు జే.శ్రీనివాస్, ఏ.అశోక్, పి.క్రాంతి, పి.నేతాజీ లను భూపాలపల్లి డిఎస్పి, సంపత్ రావులి ప్రత్యేకంగా అభినందించారు.

## ఇంతేజర్ గంజ్ పోలీసుల కళాజాత



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):**

వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు నగరంలోని ఇంతజారుగంజ్ పోలీస్ స్టేషన్ పరిధి ఎన్.పీ.ఆర్ కాలనీలో సీఐ షుకూర్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జాగృతి పోలీస్ కళా బృందం వారిచే కళాజాత కార్యక్రమం నిర్వహించారు. యువకులు గంజాయి, డ్రగ్స్, గుట్క వంటి మత్తు పదార్థాల బారిన పడవద్దని, భవిష్యత్తును అంధకారంలో పడేయొద్దని ప్రజలకు సూచించారు. గంజాయి అమ్మిన మరియు సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని తెలిపారు. విద్య ఆవశ్యకత, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, డయల్100, సీసీటీవీ కెమెరాలు, ఈవ్ టీజింగ్, ముసలి తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని, మూడ నమ్మకాల వంటి అంశాలపై మ్యాజిక్ షో, అలాగే తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, మరియు సైబర్ క్రైమ్స్, బెట్టింగ్ ఆప్స్ పై నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఇంతేజార్ గ%శీ%జ్ సిఐ షుకూర్, ఎస్ఐ చాంద్ పాష, కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెచ్ సి లు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ, పీసీలు పూల్ సింగ్, హోంగార్డులు శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి మరియు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**– మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):**

గ్రేటర్ వరంగల్ 33 వ డివిజన్ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పసునూరి వీరయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. విషయం తెలుసుకున్న తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా పథకం ద్వారా అతని కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును బుధవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలను తన కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుకు ఇండ్ల సాధనే మా లక్ష్యం

-ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు ఎన్ని చేసినా మా ఉద్యమం ఆగదు

-మూడో రోజు కొనసాగించిన తూర్పు జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్స్ రిలే నిరాహారదీక్ష

-సంఘీభావం తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్ కోసం చేపట్టిన రిలే నిరాహారదీక్ష మూడో రోజు కొనసాగింది. ఈ దీక్ష శిభిరానికి మద్దతుగా బుధవారం సీపీఐ (ఎం.ఎల్ ) జిల్లా నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వన్నాల వెంకటరమణ, బిసి జేఏసి అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు పాల్గొని మద్దతు తెలిపారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్స్ పంపిణీ చేసేవరకు అన్ని రకాల సహాయ సహకారాలు, పోరాటంలో కలిసి వస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ నేతలు మాట్లాడు తూ గత రెండు సంవత్సరాల క్రితం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్ల పంపిణీ చేసే దశలో రాజకీయ రంగు అలుముకుని పంపిణీ చేయకుండా నిలిచి పోయాయని అన్నారు. రాజకీయ నాయకులు ఒకరకమైన రాజకీయం చేస్తే జర్నలిస్ట్ నాయకులు మరో రకమైన రాజకీయం చేయడం దురదృష్టకరం అన్నారు. యూనియన్లకు సంబంధం లేకుండా చేస్తున్న దీక్షలో డబుల్ బెడ్ రూమ్స్ సాధించే వరకు పోరాటం చేస్తామని ఇప్పటి వరకు కలిసి రాని మిత్రులు నాయకులు కలిసి వచ్చి పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఎవరు ఎన్ని రకాల అవహేళన చేసిన నలుగురి కోసమే చేసే ఉద్యమం విజయవంతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల కోసమే ఉద్యమంలో కలిసి రాని యూనియన్ నాయకులు కాళ్ళల్లో కాళ్ళు పెట్టొద్దని హితవు పలికారు. మూడు రోజులుగా చేస్తున్న దీక్షలో పాల్గొని విజయవంతం చేసిన రాజకీయ నాయకులకు, ప్రజా సంఘాలకు జర్నలిస్ట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జర్పుల బంట



డోర్నకల్,ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జర్పుల బంటి నాయక్ అన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం బుధవారం డోర్నకల్ మండలంలోని కొత్త దుబ్బతండ గ్రామపంచాయతీలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కొత్తదుబ్బతండా గ్రామ పార్టీ అధ్యక్షులు జర్పుల బంటి నాయక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు వీర్య నాయక్ తండ బానోత్ సురేష్ 25 వేలు,కొత్త తండా కు చెందిన బి సరిత కు 18 వేలు మంజూరైన చెక్కులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు ప్రతి సంవత్సరం సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులు అందిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు పర్షియా నాయక్, కొత్త దుబ్బ తండా మాజీ సర్పంచ్ అజ్మీరా లెనిన్ కుమార్, మండల నాయకులు బానోత్ రామ నాయక్, ధరావత్ కుమార్,ధారావత్ శంకర్,బానోతు వెంకటయ్య, బర్మావత్ రవి,జర్పుల బిచ్చ,బానోత్ కుమార్,భూక్యా భద్రు,బానోత్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటుతాం

-మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి ఏప్రిల్ 16/ప్రజా జ్యోతి/**

రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలు నిర్వహించే సత్తా లేదని బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సన్నహ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి సంవత్సరం దాటిన స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేదని స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిఆర్ఎస్ సత్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రకి కెసిఆర్ శ్రీరామరక్షని ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలకతుర్థిలో బిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపోరాట వేదిక దీక్షలకు వ్యాపారవర్గాల మద్దతు

-తొర్రూరు చాంబర్ అధ్యక్షులు మచ్చ సురేష్



**తొర్రూరు, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి )** తొర్రూర్ ప్రాంతంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా విచ్చేసి ఈ ప్రాంత సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ అన్నారు. బుధవారం అమరవీరుల స్తూపం దగ్గర గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార పోరాట కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను తొర్రూరు వ్యాపార వర్గాలు సందర్శించి ఈ పోరాటానికి మద్దతు తెలియజేయడం జరిగింది అనంతరం తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ మాట్లాడుతూ, తొర్రూరు రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ కూడా ఈ ప్రాంతంలో ఉండవలసిన ప్రభుత్వ కార్యాలయాలు కానీ సౌకర్యాలు గాని లేకపోవడం దురదృష్టకరమని వారు అన్నారు. గత ప్రభుత్వంలోనే మంజూరైన వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో కాకుండా దూరంగా నిర్మించే ఆలోచనలను విరమించుకోని, ప్రజలకు అందుబాటులో ఉండే తొర్రూరు పశువుల సంతలో ఆసుపత్రి నిర్మాణం చేపడితే ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని వారు అన్నారు. తొర్రూర్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఏటీవో కార్యాలయం ఫైర్ స్టేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. గత రెండు సంవత్సరాలుగా అనేక రూపాల్లో చేస్తున్నటువంటి ప్రజా సమస్యల పరిష్కార పోరాట వేదికకు వారు అభినందనలు తెలిపారు. ఈ పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికైనా తొర్రూరు వ్యాపార వర్గాల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి హీరదర్, సిహెచ్ శ్రీనివాస్, తోట శ్రీనివాస్, సత్యనారాయణ, జయప్రకాశ్, చక్రపాణి, బిజ్జాల వెంకటరమణ,అమరేందర్, వనమాల ప్రకాష్, మరియు బీఎస్పీ పార్టీ నాయకులు ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్, సురేష్ బాబు తదితరులు మద్దతు తెలియజేశారు.

## గ్రామాలలో హెూరెత్తిన జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం...

-కులమతాల మధ్య ఆ పార్టీ చిచ్చుపెడుతుంది... జిల్లా ఉపాధ్యక్షుడు డా"బత్తుల శ్రీనివాస్ యాదవ్



**డోర్నకల్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)...**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని, దాన్ని మౌలిక సూత్రాలను బలహీన పర్చేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొడదామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. బుధవారం ఉయ్యాలవాడ, గుర్రాల కుంట తండా, చాపల తండ గ్రామాల్లో నిర్వహించిన జైబాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొనిఈ సందర్భంగా డా"బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు బీజేపీ అన్యాయం చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా యువకులు, ప్రజలు రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బలహీన వర్గాల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని, అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అసవరం ఉందన్నారు.జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యకర్తల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఏడాది కాలంలో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని వారు అన్నారు. కోఆర్డినేటర్ కాలం రవీందర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు డిఎస్ జగదీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసం శేఖర్, సీనియర్ నాయకులు తాళ్లూరి హనుమ, ఆంగోతు వెంకన్న, డైరెక్టర్ తేజవత్ వెంకన్న,గండు బాబు, అధ్యక్షుడు జువాజీ రామారావు, నంబూరి నర్సింహారావు, భావుసింగ్, డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, రాము తండ అధ్యక్షుడు జి వినోద్, లక్ష్మణ్, తాళ్లపల్లి రాము, వెంకటేశ్వర్లు, బండి ఉదయ్, బానోత్ శ్రీనివాస్, డిజె శ్రీనివాస్,జర్పుల బంటి, బలబోయిన వీరబాబు,మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయండి.



**బయ్యారం,,ఏప్రిల్ 16. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఈనెల 27న హనుమకొండ జిల్లాలో ఎల్కతుర్తి మండలంలో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ బారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు పోతుగంటి గణేష్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్న ప్రజల ఆకాంక్షలు,కోరికలు ఎక్కడ నెరవేరలేదని రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని,మండలంలో అధిక సంఖ్యలో ప్రజలు,పార్టీ అభిమానులు బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు,సంపత్,ఉదయ్,తదితరులు తెలిపారు.

## గాలికుంటు వ్యాధికి పశువులకు చికిత్సలు చేయించాలి

-మండల పశు వైద్యాధికారిని డాక్టర్ శృతి



**రాయపర్తి ఏప్రిల్ , 16(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో పశువులకు సంక్రమించే గాలికుంటు వ్యాధిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్య ఆదికారిని డాక్టర్ శృతి అన్నారు. ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఈనెల 16 నుండి మే 14 వరకు వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. బుధవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ కోసంటీకాలు వేయడం జరుగుతుంది అన్నారు. కాట్రపల్లి గ్రామం నందు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. మండల పశు వైద్యాధి కారిని డాక్టర్ శృతి మరియు మండల పశువైద్య సిబ్బంది సుమన్, వెంకటయ్య, గణేష్, కపిల్ మరియు గోపాలమిత్ర రమేష్ పాల్గొనడం జరిగింది.

## గాలి దూమరానికి ఇల్లుపై కప్పు కూలిపోయింది





**టేకుమట్ల ఏప్రిల్ , 16(ప్రజాజ్యోతి):**
మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వాన బీభత్సవానికి మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి శ్రీనివాస్ ఇల్లు పై కప్పు రేకులు పూర్తిగా గాలి దుమారానికి కొట్టుకపోయి నయి,రెక్క ఆడుతే కాని డొక్కా ఆడని ఆ కుటుంబానికి పునరావాసం కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు అన్నారు.

## ఆర్.టీ.సిలో తల్లి జ్ఞాపకార్థంగా బహుకరించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి




**నర్సంపేట, ప్రజాజ్యోతి ఏప్రిల్ 16**
**( ప్రజా జ్యోతి )**
నర్సంపేట పట్టణంలోని ఆర్.టీ.సి బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం. గోగుల జయశ్రీ జ్ఞాపకార్థంగా నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను బహుకరించి కుటుంబ సభ్యులతో మరియు ఆర్.టీ.సి కే.ప్రసన్న లక్ష్మి తో కలిసి నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను ప్రారంభించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**మహాముత్తారం,ఏప్రిల్ 16.**
**ప్రజాజ్యోతి**
నాటు సారాయి నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా డైరెక్టర్ అఫ్ ఎన్ఫోర్స్మెంట్ కమలాసన్ రెడ్డి డిప్యూటీ కమీషనర్ అఫ్ వరంగల్
అంజన్ రావు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా మండలంలోని స్తంభంపల్లి, రేగులగూడెం మరియు బోర్లగూడెం గ్రామాలలో నాటు సారాయి తయారీ స్థావారాలపై దాడులు నిర్వహించి 5 కేసులు నమోదు చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 20 లీటర్ల నాటు సారాయి మరియు 35 కేజీల చక్కరను స్వాధీనం చేసుకుని 1100 లీటర్ల చక్కర పానకాన్ని ధ్వంసం చేశారు. తదుపరి నాటు సారాయి అనర్ధాలపై అవగాహనా కలిగించారు. వాటిని తయారు చేసినా కలిగి వున్నా రవాణా చేసిన అమ్మిన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఇన్స్పెక్టర్ డీటీఫ్ భూపాలపల్లి రాజా సమ్మయ్య కాటారం సబ్ ఇన్ స్పెక్టర్ కిష్టయ్య మరియు హెడ్ కానిస్టేబుల్లు రాంచందర్, శ్రీకాంత్ కానిస్టేబుల్లు వెంకట రాజు రామకృష్ణ పాల్గొన్నారు. 8



# మధాపురం అంగన్‌వాడి కేంద్రంలో ఘనంగా స్వయంపాలన దినోత్సవ వేడుకలు




**దేవరుప్పుల ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండలం మధాపురం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో స్వయంపాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్ గా వర్రే మిథున్, అదనపు కలెక్టర్ గా లకావత్ యశ్వీర్, సంయుక్త కలెక్టర్ గా గుర్రం ప్రణవ్, జిల్లా మహిళా సంక్షేమ అధికారిగా చిలుకాని ఋషికా, సిడిపిఓగా మరాసాని ఆద్యా, సూపర్వైజర్ గా వర్రే శాన్విక, అంగన్వాడీ టీచర్ గా చిలుకాని ఆరాధ్యలు వ్యవహరించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వయంపాలనపై అవగాహన కల్పించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు అంగన్వాడీ సిబ్బంది తెలిపారు. 3 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీకి పంపించాలని తల్లితండ్రులను కోరారు. ఇక్కడ వాళ్లకు అవసరమైన పోషకారంతో పాటు స్వేచ్ఛాయుత వాతావరణం లో విద్య అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీస్ స్కూల్ హెచ్ఎం లలిత, సిబ్బంది సుర్జీత్, జీవన్, అంగన్‌వాడి టీచర్లు రాజిత, విజయ, హెల్పర్లు లక్ష్మి, స్వరూపా, అంజమ్మ తదితరులున్నారు.

# ఎర్రబెల్లి రాజకీయసన్యాసం వట్టి బూటకం
# వందపడకల ఆసుపత్రిపై దయాకర్ రావు వ్యాఖ్యలు సిగ్గుచేటు

**తొర్రూరు, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి )**
రాజకీయ సన్యాసం తీసుకుంటానని పదేపదే ప్రకటించడం, మాట మార్చడం మాజీ మంత్రి దయాకర్ రావుకు అలవాటుగా మారిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తో కలిసి హామ్యా నాయక్ మాట్లాడారు. 100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్ పై దయాకర్ రావు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసి మినీ ట్యాంక్ బండ్,ఆస్పత్రిని నిర్మించకుండా నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని ఎర్రబెల్లి పగటి కలలు కంటున్నాడని,ఆయన కలలు కల్లలు గానే మిగిలిపోతాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క కౌన్సిలర్ స్థానం కూడా గెలవదని,చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి ఆపలేదన్నారు. తొర్రూరు ఎంపీపీ, జడ్పిటిసి




స్థానాలతో పాటు సర్పంచ్ ఎంపీటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. ఎర్రబెల్లిని పాలకుర్తి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని, దయాకర్ రావు ఓటమి నుంచి ఇంకా తేరుకోలేదని, అభద్రతాభావంతో అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నాడన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ. 500 లకు సబ్సిడీ గ్యాస్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, యువ వికాసం పథకం ద్వారా పేదలకు లబ్ధి అందే విధంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని, ఝాన్సీ రెడ్డి లను విమర్శించే నైతిక హక్కు ఎర్రబెల్లి దయాకర్ రావు లేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను మానుకోకపోతే పాలకుర్తి ప్రజలు తగ్గిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్లు కాందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,దొంగరి శంకర్, రాజేష్ నాయక్, ముద్దం మహబూబ్ రెడ్డి,మిత్తింటి హరీష్, లాక్య నాయక్,సహదేవ్, చిదిరాల రవి, చిన్న కోటయ్య, ప్రవీణ్ నాయక్,హపావత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

